## 58

# "హల్లెలూయా!" గీతం

## (19:1-6)

లోకంలో బహుగా ఎరిగిన సంగీతపు కూర్పు Handel's *Messiah*[1] నుండి వచ్చిన "హల్లెలూయా గీతం" ఈ పల్లవిలోని మాటలు సరళమైనవే; ప్రధానంగా "హల్లెలూయా" అనే మాటను వల్లిస్తూ దానితోపాటు కొన్ని మాటలను చేర్చారు: "సర్వశక్తుడగు ప్రభువు ఏలుతున్నాడు"; "ఆయన యుగములకు యుగముల యుగములవరకు ఏలును"; "రాజులకు రాజును ప్రభువులను ప్రభువునైయున్నాడు!" ఏది కాకపోయినా, బాగుగా పాడగలిగి నప్పుడు, ఆ పాట వినేవానికెవనికైనా వెన్నుపూసలోనుండి చలి పుట్టుకొస్తుంది. ఈ పల్లవిని Handel కూర్చినప్పుడు, పరలోకమునకు కొనిపోబడి, దేవుని సముఖములో[2] ఉన్నట్టు ఫీలయ్యానని చెప్పాడు.

ఈ పల్లవి అనేకమందికి తెలుసు, కాని Handel యొక్క పూర్ణ సామర్థ్యాన్ని తెలిపే పాటకు ప్రేరేపణనిచ్చింది నిశ్చయంగా ప్రకటన 19 అనే సంగతి అనేకులకు తెలియదు. ఆ అధ్యాయం యిలా ఆరంభమౌతుంది, "అటుతరువాత బహు జనుల శబ్దమువంటి గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పగా వింటిని. హల్లెలూయా! [**ప్రభువు**ను స్తుతించుడి], రక్షణ మహిమ ప్రభావములు మన దేవునికే చెల్లును" (1 వ.). మొదటి ఆరు వచనాలలో మాటి మాటికి, "హల్లెలూయా!" అను సంతోషకరమైన కేక మ్రోగుతునే ఉంది (1, 3, 4, 6 వచనాలు). 6వ వచనంలో, పరలోక సంబంధమైన, భూ సంబంధమైన పల్లవి ఏకం చేయబడి, "సర్వాధికారియు **ప్రభువు**నగు మన దేవుడు ఏలుచున్నాడు" అని పాడారు. చివరిగా, 16వ వచనంలో, మనం యిలా చదువుతాం: " 'రాజులకు రాజును ప్రభువులకు ప్రభువు' అను నామము … వ్రాయబడియున్నది."[3]

Handel's కోరస్‌లోను, ప్రకటన 19:1–6లోను కీలకమైన పదము "హల్లెలూయా." "హల్లెలూయా" అనేది హెబ్రీ పదం, "హల్లెలూయా" మొదట గ్రీకులోనికిని, తరువాత ఆంగ్లంలోనికిని[4] ఉచ్చరణ రూపంలోనికి తేబడింది. అది సంయుక్త పదం, "స్తుతి" *(halah)* అనే మాటతో దేవుని పవిత్ర నామం (*Jah*, "యెహోవాకు" తగ్గింపబడిన రూపం). దానికి అక్షరార్థం "యెహోవాను స్తుతించుడి," లేకుంటే సాధారణంగా "ప్రభువుకు స్తోత్రం"[5] అని తర్జుమా చేయబడుతుంది.

"హల్లెలూయా" అని అనేక బైబిళ్లలో కన్పించే స్థలం ప్రకటన 19:1–6 అని కొందరు నేర్చుకొనడానికి ఆశ్చర్యంగా ఉంటుంది. మత సంబంధమైన పద జాలంలోనికి యిది ఎంతగా రంగరించబడిందంటే, అది లేఖనాలన్నిటిలో కన్పిస్తుందని మనం ఊహిస్తాం

కాని అది అలా కన్పించదు. ఈ హెబ్రీ పదం కీర్తనల గ్రంథంలో 24 సార్లు ఉపయోగింపబడింది, కాని "Praise the Lord" అని లేక దాని సమానమైన పదాలతో తర్జుమా చేయబడింది.[6] ప్రామాణిక ఇంగ్లీషు బైబిళ్లలో, "హల్లెలూయా" అనే మాట నాలుగు సార్లు మాత్రమే కన్పిస్తుంది – అవన్నీ ప్రకటన 19:1–6లోనే. ఇక్కడ మనకు పరలోకపు "హల్లెలూయా" పల్లవి ఉంది!

మన స్టడీలో స్తుతించు లేఖన భాగాలను మనం ఎదుర్కొన్నాం. కాని 19వ అధ్యాయం లోనైతే, దేవునికి స్తుతి శిఖరాగ్రమునంటుతుంది. ఆరాధన యొక్క గుండె స్తుతియని నేను ముందుగానే ప్రస్తావించాను – ఈ విషయంలో వ్యక్తిగతమైన అసంతృప్తిని నేను పొందుతున్నా. గనుక, ఈ సంవత్సరం ముందుగా, దేవుని స్తుతించుటను గూర్చిన లేఖన భాగాలను పఠించాను. ప్రాథమికంగా మనమాయనను రెండు విషయాల నిమిత్తం స్తుతించాలని నేను తీర్మానించాను: ఆయన ఏమైయున్నాడు, ఆయన మనకు ఏమి చేశాడు అనేవి. ఈ రెండింటిని చుట్టివచ్చే చర్చనీయాంశం కీర్తన 150:2లో ఉంది: "ఆయన పరాక్రమ కార్యములను బట్టి [ఆయన ఏమి చేశాడు] ఆయనను స్తుతించుడి. ఆయన మహా ప్రభావమును బట్టి [ఆయన ఏమైయున్నాడు] ఆయనను స్తుతించుడి." ప్రకటనలోని హల్లెలూయా గీతం కూడ ఈ రెండు అంశాలమీద వెలుగును ప్రకాశింపజేస్తుంది.

## ఆయన చేసినదానికై దేవుని స్తుతించుట (19:1-4)

18వ అధ్యాయంలో యిచ్చిన ఆదేశానికి ప్రత్యుత్తరంగా 19వ అధ్యాయం మొదటి వచనాలు ఉన్నాయి: "పరలోకమా, పరిశుద్ధులారా, అపొస్తలులారా, ప్రవక్తలారా, దాని గూర్చి ఆనందించుడి, ఏలయనగా దానిచేత మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు తీర్చియున్నాడు" (18:20). చెప్పుకొనుచు దుఃఖించుచున్న 18వ అధ్యాయపు నిశ్శబ్దం వెంట, 19వ అధ్యాయపు పొర్లి వచ్చే గీతం వచ్చింది.

"అటుతరువాత … వింటిని" అంటూ అధ్యాయం ఆరంభమౌతుంది (1ఎ వ.). "అటుతరువాత" అంటే, రోము పతనం యొక్క దృశ్యాలను చిత్రిస్తుంది. 17:1లో ఆరంభమైన బబులోను పతనం అనే పొడవైన లేఖన భాగం 19వ అధ్యాయం మొదటి ఆరు వచనాలలో ముగింపుకు తేబడింది. 19:1బిలో "బహు జనుల శబ్దం వంటి గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పగా వింటిని" అని మనం చదువుతాం. 5:11లో దేవదూతల మహా సమూహాన్ని గూర్చియు, 7:9లో రక్షింపబడిన మహా జనసమూహమును గూర్చియు చదివాం. ఈ రెండు గుంపులు తమ స్వరాన్ని ఏకం చేశారేమో.[7]

పరలోకపు గీతం, "హల్లెలూయా! (**ప్రభువు**ను స్తుతించుడి), రక్షణ[8] మహిమ ప్రభావములు మన దేవునికే చెల్లును" (1సి వ.).[9] మహిమయు ప్రభావమును ప్రత్యేకంగా తనకే సొంతమైనట్టు రోము నమ్మింది; సీజరు లోక రక్షకుడన్నట్టు అది ఉద్ఘాటించింది – అయితే అది తప్పు. దేవుడైన యెహోవాకే రక్షణ, మహిమ ప్రభావములు చెందును. William Barclay యిలా రాశాడు,

> దేవుని మహా గుణలక్షణాల్లో ప్రతి ఒక్కటి మానవ హృదయంలో దానికి సొంతమైన ప్రత్యుత్తరాన్ని మేల్కొల్పాలి. దేవుని రక్షణ మానవ కృతజ్ఞతను మేల్కొల్పాలి; దేవుని మహిమ మానవ భయభక్తిని మేల్కొల్పాలి; దేవుని శక్తి మానవ నమ్మిక (విశ్వాసాన్ని)ను మేల్కొల్పాలి. కృతజ్ఞత, భయముతో కూడిన భక్తి, నమ్మిక – నిజమైన స్తుతిలోని నిర్మాణాత్మక భాగములై ఉన్నాయి.[10]

అంత హెచ్చయిన పదాలలో గాయకులు దేవుని గూర్చి పలుకుతారు? "ఎందుకంటె, ఆయన తీర్పులు సత్యములును న్యాయములునైయున్నవి" (2ఎ వ.).[11] మన తీర్పులు ఎల్లప్పుడు దోష భరితములైయున్నాయి, అయితే దేవుని తీర్పులు ఎల్లప్పుడును సత్యమును న్యాయమునైయున్నాయి.

> మూడు హేతువులను బట్టి తీర్పులో దేవుడు ఒక్కడే పరిపూర్ణుడు. మొదటిగా, ఏ నరుని యొక్కయైనా అంతరార్థపు తలంపులను కోర్కెలను ఆయన మాత్రమే ఎరుగును. రెండవది, పరపక్ష ద్వేషం లేకుండ తీర్పు తీర్చగల పవిత్రత ఆయనకు ఒక్కనికే ఉంది. మూడు, సరియైన తీర్పును కనుగొనగల జ్ఞానము దాన్ని వర్తింపజేయగల శక్తి ఆయనకు ఒక్కనికే ఉంది.[12]

సాధారణమైన దానిలోనుండి ప్రత్యేకమైన దానివైపు గీతం త్రిప్పబడింది – ఒక నిర్దిష్టమైన నిజమైన నీతిగల తీర్పుకు:

> "తన వ్యభిచారముతో భూలోకమును చెరిపిన గొప్ప వేశ్యకు [అది, రోమా పట్టణం[13]] ఆయన తీర్పుతీర్చి తన దాసుల రక్తమునుబట్టి దానికి ప్రతిదండన చేసెను." మరి రెండవసారి వారు, "**ప్రభువు**ను స్తుతించుడి అనిరి. ఆ పట్టణపు పొగ యుగయుగములు పైకి లేచుచున్నది"[14] (2బి, 3 వచనాలు).

"ప్రాచీన సమాజంలోని ప్రతి భాగానికి దుష్టత్వాన్ని (నీళ్లవలె) కుమ్మరించిన కేంద్రం" రోము. "మానవ నీతిమాలిన మనస్సు ఊహించిన సమస్త దయ్యపు ఉపాయాలు దానిలోనికి (ప్రవహించిన) కేంద్రమది."[15] దాని పాపములు "ఆకాశమునంటుచున్నవి" (18:5). కట్టకడపటికి దేవుడు దానిని "జ్ఞాపకం చేసికొన్నాడు" (16:19; 18:5).

Handel's *Messiah*తో పరిచయమున్నవారు అతని "హల్లెలూయా పల్లవికిని" ప్రకటన 19:1–6లోని దానికిని తారతమ్యాన్ని చూస్తారు. సంతోష గీతము యేసు ద్వారా దేవుని సంకల్పము యొక్క నెరవేర్పుకు సంబంధించింది. ప్రభువు యొక్క మరణము, పునరుత్థానము ఆరోహణములను కేంద్రముగా ఉంచుకొని, మరణం మీద ఆయన విజయాన్ని కొనియాడుతుంది. మరోవైపు, ప్రకటన 19లోని తొలి భాగము కఠినమైన కొంచెము కాని దేవుని ఉగ్రతకు జయధ్వనులు పాడుతున్నట్టుంది. ఒక "హల్లెలూయా గీతమేమో" జీవితము, స్వాతంత్ర్యము అనేవాటి మీద గురి పెడితే, మరొకటి చావు, నాశనము అనేవాటిని ప్రదర్శించాయి.

ఈ తారతమ్యం క్రైస్తవులకు వింతగా తోచవచ్చును; ఒక పాపి మారుమనస్సు పొందితే కలిగే సంతోషమును గూర్చి మనం ఎక్కువ ఎరిగినవారమే (లూకా 15:7, 10) పాపికి మారుమనస్సు పొందే అవకాశములేక చచ్చే పాపుల గతితో పరిచయం

అంతగా గలవారం కాము. బబులోను నాశనం కొరకు ప్రకటన దేవుని స్తుతించుతుందనే వాస్తవాన్ని గూర్చి బైబిలు విమర్శకులు ఎంతో చెప్పబూనుకొంటారు. తీర్పు మీద ప్రకటనలో నొక్కి చెప్ప చుట్టునున్న వితర్కాన్ని మనం చర్చించాం,[16] అయితే ఈ సందర్భంలో యింకా కొన్ని పాయింట్లు చెప్పాలి.

ప్రకటన 19:1-6 వంటి లేఖన భాగాలను ప్రేరేపించడానికి వ్యాపించియున్న పరిస్థితి మనం మొదటిగా గ్రహించవలసియుంటుంది. క్రైస్తవులు వంట గది బల్లల చుట్టు కూర్చుండి కాఫీ త్రాగుతూ సాంఘీక ప్రభుత్వంతో క్రైస్తవునికి ఉండవలసిన సంబంధమేమో లేక వ్యక్తిగతమైన పగ తీర్పులు దానికి వ్యతిరేకంగా దేవుని పగ తీర్పులు అనే అంశాలను మెల్లగా చర్చించుకొనడం లేదు. తమ ఉనికి కొరకు వారు పోరాడుతున్నారు; వారి ప్రాణాలు ఆపదలో ఉన్నాయి.

> తమ కుటుంబంలోని సభ్యులను కొలొసియంలో సింహాలకు ఎరగా పోషింపబడిన వారున్నారు, రాత్రుల్లో రోమా ఆకాశాలను వెలిగించడానికిని కొరతపై దహించబడ్డారు, వారు క్రూరమైన వేట కుక్కలచే వెంటాడబడ్డారు తమ్మును బాధించినవారు క్రైస్తవులను అడవి జంతువుల చర్మాలతో చుట్టారు.[17]

తిరిగి అభయం కొరకు వారి ఆత్మలు విలపించాయి – అది ప్రకటన వారికి ప్రసాదించింది.

పిచ్చిపట్టి గాయపరచబడిన జంతువుచే అంధకారపు అరణ్యం గుండా నీవు తరుమబడుతున్నావని ఊహించు. నీవు చీకటిలోబడి పరుగెత్తుతున్నావు, నీ గుండె వేగంగా కొట్టుకొంటుంది, (అడవి చెట్ల) కొమ్మలు నీ ముఖానికి తగులుతున్నాయి. ఈ కాలమంతటిలో రక్త పిపాసముతోనున్న ఆ జంతువు నీకు దగ్గరకు మరి దగ్గరకు వస్తున్నట్టుంది. పడియున్న కొమ్మను తట్టుకొని నీవు పడిపోయావు నేలమీద కొట్టుకొంటున్నావు, చీకటిలో ఆ జంతువు కన్నులు మెరుస్తున్నట్టు నీకు కన్పిస్తున్నాయి. అది నేలను వొంగుతూ పైకి లేస్తుంది. నీవు కండ్లు మూసికొని తన భయంకరమైన విష దంతములతో నీ కండలను చీల్చడానికి వేచియున్నావు. ఇంతలో, అడవిలో గుండా తుపాకి గుండ్ల శబ్దం వినిపించింది – ఆ క్రూర జంతువు నీ కాళ్లయొద్ద చచ్చిపడియుంది. ఇది నీకు సంభవించినట్టయితే, నీవు ఆనందించవా? నీకు సహాయమునకు వచ్చినవానిని నీవు స్తుతించవా?

అందువలన, నేను మొదటిగా చెప్పేదేమంటే, 19వ అధ్యాయపు ఆనందం సహజమైనది. 13వ అధ్యాయంలోని మృగము ఆడంబరమైన వేశ్యచే ప్రోత్సహించబడి, క్రైస్తవులను వెంటాడుతోంది. వారిని నాశనం చేయడానికి సమర్పించుకున్నవారు కూలిపోవడం ముంగిట ఉంటే, వారు ఆనందించకపోయారంటే, నరులకంటె తక్కువవారైయుండాలి.

ఏదియెలాగున్నా, మనం యింకా కొంచెం లోతుగా త్రవ్వాలి. ఇతరుల దురదృష్టాల పట్ల అవివేకపు ఉల్లాసాన్ని ఈ లేఖన భాగము ప్రోత్సహించదని మనం నొక్కి చెప్పాలి. అధ్యాయం 19 యొక్క "హల్లెలూయా" పల్లవి "పగను సూచించదు కాని ప్రతిక్రియ చేస్తుంది."[18] ప్రధానమైన చర్చనీయాంశం పగ తీర్చుకొనడం కాదు, న్యాయ నిరూపణ చేయుట.[19]

సమము చేయడం క్రైస్తవుని పని కాదని క్రొత్త నిబంధన తేటపరుస్తుంది. మనం మన శత్రువులను ప్రేమించి మనలను హింసించువారికొరకు ప్రార్థన చేయాలి (మత్తయి 5:44). "మిమ్మును హింసించువారిని దీవించుడి; ..." "కీడుకు ప్రతి కీడెవనికిని చేయకుడి" అంటూ పౌలు హెచ్చరించాడు (రోమా 12:14, 17ఎ). వ్యక్తిగతమైన పగను తప్పని చెప్పిన రోమా 12వ అధ్యాయం అదే సమయంలో దైవికమైన పగను గూర్చి ప్రకటిస్తుంది: "ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి – పగ తీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని **ప్రభువు** చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది" (19 వ.).

"దైవికమైన పగ తీర్చుకొనడం ... విరిగిపోకుండ (తెగిపోకుండ) బైబిలు అంతటిలో పరుగెత్తుతుంది."[20] పగ తీర్చుకొనడమనేది దేవుని యొక్క ఏకైకమైన విశేషాధికారమై యుంది.[21] దీర్ఘ కాలానికి ముందు, దేవుని ప్రజలకు ఒక వాగ్దానం చేయబడింది: "జనములారా, ఆయన ప్రజలతో కూడ ఆనందించుడి. హతులైన తన సేవకులను బట్టి ఆయన ప్రతిదండన చేయును తన విరోధులకు ప్రతీకారము చేయును" (ద్వితీయోపదేశ కాండము 32:43). దేవుడు యింకను తన వాగ్దానాన్ని నిలుపుకొంటున్నట్టు చూడడం ఆది క్రైస్తవులకు మహదానందం కలిగించియుంటుంది. వారు ఆనందించడానికి యిది తప్పక చాలినంత హేతువైయుంటుంది.

ఈ ఆలోచనా విధానాన్ని ఒక అడుగు ముందుకు తీసికొని పోదాం. ఒక క్షణం క్రిందట ప్రకటన 19:1–6లోని ప్రధాన చర్చనీయాంశం పగ తీర్చుకొనడం కాదు న్యాయ నిరూపణ చేయడం అని చెప్పాను. న్యాయ నిరూపణ అని నేను చెప్పినదానిలో క్రైస్తవుల న్యాయ నిరూపణ కూడ చేర్చబడింది: నేరస్థులని రోము వారిని చంపింది, కాని దేవుడు వారిని పరిశుద్ధులని లేపాడు. ఇంతకంటె అతి ప్రాముఖ్యమైనదేమంటే – దేవుని న్యాయ నిరూపణ, ఆయన సంకల్పము మరియు ఉద్దేశములు.

ప్రకటన 12లో నిజమైన యుద్ధం దేవునికిని సాతానుకును మధ్య జరిగేది. సాతానును హద్దుల్లో ఉంచకుంటే ఏమి జరిగేది? దేవుడు పాపాన్ని శిక్షింపకుంటే ఎలాగుండేది? దుష్టత్వం జయించుతున్నదన్నట్టు కన్పించదా? ప్రకటన 19:1–6కు గల పూర్వ గాధకు "మానవ కార్యకలాపాల్లో అటు దేవుని ఏలుబడియా లేక సాతాను యొక్క శక్తియా జయించేది ఏది అనేది ప్రశ్న."[22]

ఎవరైనా ఆక్షేపించి, "వారు నిలకడగాను మానకను ఆయన చిత్తానికి లోబడక పోయినా, దేవుడు పాపులపట్ల కనికరముగలవాడైయుండాలి" అని చెప్పవచ్చు. చెడ్డకు పేరెత్తిన అవిధేయతను శిక్షింపకుండనే దేవుడు అనుమతించినట్టయితే, దేవుడు కనికరముగలవాడనే సందేశాన్ని అది పంపదు, కాని దేవుడు పట్టించుకోడు, నరులు పాపం చేసినా ఆయన అలక్ష్యం చేయడు అనే సందేశాన్ని పంపుతుంది. మన వద్ద ఉన్న కేసుకు సంబంధించి, విగ్రహారాధనను దేవుడు పట్టించుకోడు, నియంతృత్వాన్ని పట్టించుకోడు, తన ప్రజల బాధలను సహితము లక్ష్యపెట్టడు అని అది ప్రకటిస్తుంది. Albert Baldinger యిలా అన్నాడు,

> … వ్యక్తులు లేక పూర్తి సమాజాల సంతోషము లేక దుఃఖము అనేవాటికంటెను ఎక్కువ ప్రాముఖ్యమైన విషయాలున్నాయి.
>
> … నిత్య న్యాయానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తూ నేరముతో కూడిన తమ మార్గాల్లో ఎదిరింపబడకుండగనే పయనించుతూ లెక్క చెప్పడానికి పిలువబడకుండడం మహా భయంకరమైయుంటుంది.[23]

ప్రకటన 19:1–6కు సంబంధించి యిలా తీర్మానించాడు, "రోము మీదికి వచ్చిన కీడును గూర్చి ఆనందించే గీతం అనే దానికంటెను నీతియు సత్యము అనువాటి విజయమునకు అది ఆనందించు గీతమైయుంది."[24] ఈ ఆలోచన నీ మనస్సులో ప్రాముఖ్యంగా ఉండనిమ్ము: ఈ లేఖన భాగము ద్వేషపు గీతము కాదు, కాని స్తుతించు పద్యమైయుంది.

వచనం 4లో ఆ స్తుతి కొనసాగుతుంది: "అప్పుడు ఆ యిరువది నలుగురు పెద్దలును నాలుగు జీవులును సాగిలపడి – 'ఆమేన్. ప్రభువును స్తుతించుడి' (హల్లెలూయా) అని చెప్పుచూ సింహాసనాసీనుడగు దేవునికి నమస్కారము చేసిరి!"

ఇరువది నలుగురు పెద్దలను, నాలుగు జీవులను 4వ అధ్యాయపు సింహాసనపు దృశ్యంలో మొదట మనం కలిసికొన్నాం.[25] గెలుపొందిన క్రైస్తవులను ఈ యిరువది నలుగురు పెద్దలు రెప్రెసెంట్ చేస్తున్నట్టు మనం అనుకున్నాం. ఈ నాలుగు జీవులు దూతలలో ప్రత్యేక క్రమమునకు చెందినవారై, సర్వసృష్టికి సింబాలికల్‌గా ఉన్నట్టు లేదా దేవుని శీలాన్ని గుర్తు చేసే పరలోకవాసులు అన్నట్టు అనుకున్నాం. ఈ రెండు గుంపుల అతి ప్రాముఖ్యమైన గుణలక్షణమేమంటే వారు స్థానిక ఆరాధన సమాజం (5:8, 14; 7:11). ఇందులో, ప్రకటనలో వారి చివరి ప్రత్యక్షతయందు, మరోసారి వారు దేవునికి సమస్కారం చేశారు. "హల్లెలూయా!" అని కేక వేస్తూ, పరలోకపు పల్లవికి వారు తమ "ఆమేన్" చేర్చారు.[26] దేవుడు ఏమి చేశాడో దానికై వారాయనను స్తుతించారు.

## దేవుడు ఏమైయున్నాడో దానికై ఆయనను స్తుతించుట (19:5, 6)

దేవుడు ఏమి జరిగించాడో దానికై ఆయనను స్తుతించేదానితో కలిసి దేవుని శీలమునకై స్తుతించారు: ఆయన మన శక్తివంతమైన మహిమాయుక్తమైన రక్షకుడై యున్నట్టు 1వ వచనం గుప్తం చేస్తుంది. ఆయన న్యాయవంతుడు, సత్యవంతుడు, నీతిమంతుడని 2వ వచనం సూచిస్తుంది. ఏదియేలాగున్నా, 5వ వచనంతో ఆరంభించి, దేవుడు ఏమైయున్నాడో దానిపై గీతము తన స్తుతిని కేంద్రీకరిస్తుంది.

"… యొక స్వరము సింహాసనమునొద్దనుండి వచ్చెను" అని వచనం 5బి అంటుంది. "సింహాసనమునకు మధ్యను సింహాసనము చుట్టును" (4:6)[27] ఉన్న నాలుగు జీవులలో అది ఒకని స్వరమైయుండవచ్చు. "మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయనను స్తుతించుడి" అని ఆ శబ్దం పలికింది[28] (5ఎ వ.). "దాసులారా" అనేది "క్రైస్తవులారా" అని పిలవడమే (1:1 చూడు);

"భయపడువారలారా" అనేది ఈ వ్యక్తులు భక్తితో కూడిన భయము కలిగి వారి జీవితాలను దేవునికి సమర్పించుకున్నవారనేదాన్ని నొక్కి చెప్తుతుంది (ప్రసంగి 12:13). "కొద్దివారేమి గొప్పవారేమి" అనేది ప్రతి క్రైస్తవుడు ఆయనను స్తుతించాలని నొక్కి చెప్తుతుంది; "జాతి, అంతస్థు, నాగరికత అనే సమస్త తారతమ్యాలు గతించిపోయినవే."[29]

ఆ స్వరానికి ప్రత్యుత్తరంగా, "అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దమును, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరమును" యోహాను వెంటనే విన్నాడు (6ఎ వ.). ఈలాటి పదజాలము ప్రకటనలో ముందుగా వాడబడింది (1:15; 14:2), వెనువెంటనే వచ్చిన గీతము యొక్క మహా గంభీరతను, శక్తిని అవి నొక్కి పలుకుతున్నాయి.

"సర్వాధికారియు **ప్రభువు**నగు మన దేవుడు ఏలుచున్నాడు"; ఆయనను స్తుతించుడి (హల్లెలూయా) (6బి వ.). పాటలో ఈ భాగం చిన్నదేగాని శక్తితో నింపబడింది: "ప్రభువు" అంటే "యజమానుడు" లేక "ఏలిక." "సర్వాధికారి" అనేది ప్రకటనలో[30] దేవునికి యివ్వబడిన ప్రత్యేకమైన వర్ణనయైయుంది. అక్షరార్థంగా, "సమస్తమును తన స్వాధీనంలో ఉంచుకొనువాడు."[31] "ఏలుచున్నాడు" అనే పదం కూడ ప్రాముఖ్యమైనదే. భూ సంబంధమైన దృష్టిలో, చక్రవర్తి వశంలో సమస్తమున్నట్టు కన్పించింది, కాని అది మాత్రం కేవలం మిథ్యయే. ఏలుతున్నవాడు దేవుడు.

ఆది భాషలో "ఏలుచున్నాడు" అనేది భూతకాలంలో ఉంది. అక్షరార్థమైన తర్జుమా ఎలా ఉంటుందంటే, "the Lord our God, the Almighty, reigned" (సర్వాధికారియు **ప్రభువు**నగు మన దేవుడు ఏలియున్నాడు). ప్రస్తుతపు విజయాన్ని గొప్ప సమూహము కొనియాడుతున్నందున, ఎక్కువమంది తర్జుమాదారులు ఈ పదాన్ని వర్తమాన కాలంలో పెట్టి ("ఏలుచున్నాడు") అని అన్నారు; ఈ తర్జుమాలను బట్టి రోముపై తన విజయానికి ముందుగా ఏలలేదని దాని అర్థం కాదు.[32] "దేవుడు ఎల్లప్పుడును ఏలువాడైయున్నాడు." "యెహోవా నిరంతరము ఏలువాడు" అని మోషే పాడాడు (నిర్గమకాండము 15:18). "యెహోవా నిత్యము రాజుగా ఆసీనుడైయున్నాడు" అని దావీదు అన్నాడు (కీర్తన 29:10). "సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములపైన అధికారియైయున్నాడని" దానియేలు రాజునకు తెలియజేశాడు (దానియేలు 4:25). వచనం 6బి యొక్క సందేశం – దేవుడు పాలించాడు, ఏలుతూ ఉండెను, ఆయన ఎల్లప్పుడును ఏలును అనేది.

ఈ సత్యము మొదటి శతాబ్దపు క్రైస్తవులకు నిరీక్షణ కలుగజేసింది. శ్రమల మధ్యలో, మేలైన రేపటిని వారు నిరీక్షించారు:

> నల్లటి మేఘాలు రోజా వ్రేళ్లవంటి ఉదయపు రేఖలతో అప్పటికే గీతలు పడ్డాయి. ఎడారిలో [వారు] అపరిమితమైన వర్షపు ధ్వని వినగలుగుతున్నారు. అతి శీతలమైన చలి కాలము వసంత ఋతువు యొక్క ప్రశాంతమైన స్వరములచే అప్పటికే చోటుచేసికొంటుంది. [వారు] ఎదురు చూపులనే బొటన వ్రేళ్లమీద నిలిచారు. ...[33]

వారు తమ నిరీక్షణను దేనిమీద ఆధారం చేసికొన్నారు? "ఏ దేశం యొక్క విజయం మీద" కాదు. లేక "ఏ రాజకీయమైన, ఆర్థిక స్కీము యొక్క గెలుపు మీద" కాదు. కాని,

వారి నిరీక్షణ "సంపూర్ణంగా దేవుని రాజరికం మీద."[34]

దేవుడు ఏలుతున్నాడని మొదటి శతాబ్దపు క్రైస్తవులు గుర్తు చేయబడవలసిన అవసరతలో ఉన్నారు. మనం కూడ ఆలాగే. ఏదియెలా జరిగినా, "దేవుడు ఏలుతున్నాడు" అని క్రైస్తవులు ఎల్లప్పుడును కేక వేయవచ్చు!

"దేవుడు ఏలుతున్నట్టయితే, లోకంలో ఈ సమస్యలెందుకు?" అని కొందరు ఆశ్చర్య పోతారు.[35] "దేవుని ఏలుబడి మానవ స్వాతంత్ర్యానికి విరుద్ధం కానిదిగా ఉంటుందని" Clovis Chappell అన్నాడు.[36] (1) అందులో, మనం పాపం చేయ స్వతంత్రులమై యుండగా, మన పాపంతో తప్పించుకొని వెళ్ల స్వతంత్రము లేనివారమై ఉంటాం. (2) ఆయన ఏలుబడిలో, దుష్టత్వాన్ని ఎన్నడు ఆయన ఆపకపోయినా, ఆయన దానిచేత ఎన్నడును జయింపబడదు. (3) ఆయన పాలనలో, ఆయనను ప్రేమించి లోబడేవారికి, ప్రతి మంచి అధికమైన మంచిగాను మరియు ప్రతి నష్టము లాభంగా మారుతుంది. (4) ఆయన ఏలుబడిలో, చివరిగా, "ప్రతి అవిధేయతయు అతిక్రమమును న్యాయమైన ప్రతిఫలం" పొందుతాయి (హెబ్రీయులకు 2:2; KJV).

1865లో అమెరికా ప్రసిడెంటు అయిన అబ్రాహాం లింకన్ హత్య చేయబడ్డాడు, "లింకను మరణించాడు, నిరీక్షణ పోయింది" అని అనేకులన్నారు! సివిల్ వార్[37] కాలంలో సైన్యాధిపతిగాను హత్య జరిగిన సమయంలో న్యూయార్క్ పట్టణంలో ఉన్న James A. Garfield సువార్త ప్రకటించేవాడుగా ఉన్నాడు. సెంట్రల్ పార్కులో విలపించే గుంపు ఎదుట నిలబడి, అమెరికావారు అనుభవించిన నష్టాన్ని అతడు గుర్తించాడు, కాని అప్పుడు అతడిలా అన్నాడు, "సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** యింకను ఏలుతున్నాడని జ్ఞాపకం చేసికొనండి!"[38] దినాలు మంచివైనా అంత మంచివి కాకపోయినా, ఆ సత్యాన్ని ఎన్నడూ మరువకయుందాం!

> హల్లెలూయా! హల్లెలూయా! …
> సర్వశక్తుడగు ప్రభువైన దేవుడు ఏలుతున్నాడు
> . . . . . . . . . . . . . . . .
> ఆయన నిత్యము నిత్య నిత్యము ఏలును,
> రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువు!
> రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువు!
> మరియు ఆయన యుగ యుగములు ఏలును
> యుగయుగములకు, యుగయుగములకు.
> హల్లెలూయా! …[39]

ఆయన ఏమైయున్నాడో దానికొరకు దేవుని ఎల్లప్పుడు స్తుతియించుదాం.

## ముగింపు

మార్చి 23, 1743లో Handel's *Messiah* మొదటిసారి నిర్వహించబడినప్పుడు ఇంగ్లాండు దేశపు రాజు హాజరయ్యాడు. "సర్వాధిపతియు దేవుడునగు ప్రభువు ఏలుతున్నాడు" అనే పల్లవి పాడేటప్పుడు శ్రోతలు ఎంతగా కదిలింపబడ్డారంటే, రాజుతో

సహా శ్రోతలందరు ఏకముగా తమ కాళ్లమీదికి లేచి దాన్ని పాడారు. “Hallelujah Chorus” పాడేటప్పుడు లేచి నిలబడడమనేది పారంపర్యంగా మారింది. *Messiah* అనేది ఎక్కడ ఎప్పుడు నిర్వహించబడినా.[40]

ప్రకటనలోని “హల్లెలూయా” కోరస్ (పల్లవి) చదువబడునప్పుడు, భౌతికంగా లేచి నిలబడాలా లేదా అనేది అముఖ్యమైనది. అయినా, *ఆత్మసంబంధంగా,* ఆ స్తుతికి భయభక్తులతో స్పందించడం ప్రాముఖ్యం. సర్వశక్తుడు పరలోకంలోను భూమిమీదను ఏలుబడి చేస్తున్నాడని ఆత్మ ప్రకటించాడు, కాని అది యింకను మండుతున్న ప్రశ్నను వదలుతుంది: ఆయన నీ జీవితంలోను హృదయంలోను రాజుగా ఏలుబడి చేస్తున్నాడా?[41]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి సంబంధించి, ఎక్కువ పాటల పుస్తకంలో కన్పించే “హల్లెలూయా” పాటలు పాడ నీవు కోరవచ్చు.

ఈ పాఠాన్ని కొంత సర్దుబాటుతో ఒంటిగా నిలబడు ప్రసంగంగా వాడవచ్చు: మొదటి పాయింటు క్రింద దేవుడు చేసినవాటిని బట్టి ఆయనను స్తుతించుదాం అనే చర్చతో ఆరంభించవచ్చు. ఆయన తీర్పును బట్టి ఈ లేఖన భాగం ఆయనను స్తుతించుతుంది. – దానికొరకు మనం దేవుని ఎందుకు స్తుతించాలి. రెండవ పాయింటు క్రింద స్తుతి పాత్రమైన దేవుని కొన్ని లక్షణాలకు సాధారణ రూపంలో చర్చించు. తరువాత లేఖనం మీదికి దృష్టి నడుపు, తన శీలంలో ఆయన సర్వశక్తి, ఏలుబడి ఎలా ప్రాముఖ్యమైన భాగాలైయుంటాయో వివరించు.

సూచనలు

[1]George F. Handel 1685లో జర్మనీలో జన్మించి 1759లో లండన్‌లో చనిపోయాడు. తన కాలంలో మహా గొప్ప పాటల రచయిత. మెస్సీయ కొరకు అతడు గొప్పగా తెలియబడ్డాడు. [2]Paul Lee Tan, *Encyclopedia of 7700 Illustrations* (Rockville, Md.: Assurance Publishers, 1979), 326. [3]“ఆయన యుగ యుగములవరకు ఏలును” (11:15). Handel యిక్కడనుండి ఒక ప్రయోగాన్ని తెచ్చుకున్నట్టున్నాడు. [4]The KJV has “Alleluia” ఇది గ్రీకు రూపం. [5]ఆది హెబ్రీ భాషలో హల్లులు లేనందున, దేవుని పరిశుద్ధ నామం వ్యర్థంగా ఉచ్చరింపబడుతుందేమోననే భయముతో ఇశ్రాయేలీయులు ఆ పేరును ఉపయోగించినందున “Jehovah” అనే పేరు ఉచ్చరణ గాని స్పెల్లింగ్ గాని మనం నిశ్చయంగా చెప్పలేం. చెప్పబడిన యితర స్పెల్లింగ్‌ల్లో “Yahweh” అనేది ఉంది. ఈ అనిశ్చయత కారణంగా, అనేకమంది తర్జుమాదారులు “Lord” అనే పదాన్ని ఆ స్థలంలో వాడారు. “Jehovah”/ “Yahweh”కు మారుగా. [6]ఉదాహరణకు, కీర్తనలు 106, 111–113, 115–118, 135, 146–150. [7]మరణ విజయులైన క్రైస్తవులు ఇరువది నలుగురు పెద్దలుగా రెప్రసెంట్ కావచ్చు … ఈ గొప్ప సమూహము ప్రత్యేకించి దూతలని చాలమంది నమ్ముతారు. [8]“రక్షణ” అనే పదం యిక్కడ విశాల భావంతో సూచించబడి ఉండవచ్చు. Frank Pack యిలా రాశాడు, “రక్షణ అని సూచించబడింది పాపంనుండి విడుదల మాత్రమే కాదు కాని ప్రతి శోధన హింసనుండి క్రైస్తవులు చివరి విజయానికి చిట్ట చివరి రక్షణకు చేరుకొనడమైయుంది” (*Revelation*, Part 2, The Living Word Series [Austin Tex.: R. B. Sweet Co., 1965], 40). J. W. Roberts ఈ భావాన్ని యింకను పెంచాడు: “రక్షణ

అంటే నిత్య రాజ్యములోనికి పరిశుద్ధులకు విడుదల మాత్రమే గాక (2 తిమోతి 4:18) దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడడాన్ని కూడ యిది సూచిస్తుంది" (*The Revelation to John [The Apocalypse]*, The Living Word Commentary Series [Austin Tex.: Sweet Publishing Co., 1974], 157). [9]ఈ లక్షణాలు ఈ గ్రంథములో ముందుగానే దేవునికి ఆరోపించబడ్డాయి. (4:11; 5:12; 7:10, 12; 12:10లను చూడు.) ఈ మాటల్లో ప్రతిదానికి ముందు గ్రీకులో definite article ("the") యివ్వబడింది – నొక్కి చెప్పడానికి. [10]William Barclay, *The Revelation of John*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 169.

[11]15:3; 16:7 చూడు. [12]Barclay, 169. [13]ప్రకటన, పుస్తకం 4లో కన్పించే "బబులోను నిన్ను చెరప ప్రయత్నించినప్పుడు" అనే పాఠం చూడు. [14]పొగ "యుగయుగములవరకు" లేచును అనే సింబాలిజం దాని పతనం శాశ్వతమయ్యింది అని స్థిరపరుస్తుంది (18:21–23 చూడు). ఈ పద ప్రయోగాన్ని యెషయా 34:9, 10తో పోల్చు; యూదా 7 చూడు. [15]Owen L. Crouch, *Expository Preaching and Teaching: Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1985), 344. [16]For instance, ప్రకటన, పుస్తకం 4లో కన్పించే "మధ్యాకాశపు ప్రసంగ వేదిక" అనే పాఠంలో 14:10, 11 నోట్సు చూడు. [17]W. B. West Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 119. [18]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 211. [19]"Vindication" అనేది లాటిన్‌నుండి వచ్చిన మాట "to defend" అని దాని అర్థం. "సరిగానున్నట్టు చూపుట" అనే భావంలో నేను ఉపయోగించాను. చివరిలో, క్రైస్తవులు, క్రీస్తు యొక్క పని సరియైనది అన్నట్టు చూపుతుంది. [20]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 238. యిర్మీయా 50:15, 29; 51:24, 26, 48లను చూడు.

[21]ద్వితీయోపదేశకాండము 32:35; రోమా 12:19; 2 తిమోతి 4:14; హెబ్రీయులకు 10:30; 1 పేతురు 3:9లను చూడు. [22]Ladd, 241. [23]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 107. [24]Ray Summers, *Worthy Is the Lamb* (Nashville: Broadman Press, 1951), 195. [25]ప్రకటన పుస్తకం 2లో కన్పించే "సంగతులను అవలోకనంలో ఉంచుట" అనే పాఠంలో చూడు. [26]"ఆమేన్" హృదయపూర్వకమైన అంగీకారాన్ని సూచిస్తుంది. ప్రకటన, 2వ పుస్తకంలోని "దాన్ని ఆలాగున చేసికొన్న సంఘం, 1" పాఠములో "ఆమేన్"పై ఉన్న నోట్సు చూడు. [27]"మన దేవునికి స్తుతి చెల్లించుడి" అని ఆ స్వరం చెప్పినందున, అది దేవుని స్వరమైయుండదు. అది క్రీస్తు స్వరము కూడా అయ్యుండదు, "మన దేవుడు" అని ఆయన సాధారణంగా అనరు. (యోహాను 20:17 చూడు.) [28]ఈ ప్రయోగాన్ని కీర్తన 135:1, 20బి తో పోల్చి చూడు. [29]Philip E. Hughes, *The Book of Revelation: A Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1990), 197. [30]"Almighty" అనే పదం ప్రకటనలో 9 సార్లు కన్పిస్తుంది; మిగిలినది క్రొత్త నిబంధనలో ఒక్కసారి మాత్రమే. Latinలో "omnipotent" Handel's chorusలో అది వినియోగింపబడింది.

[31]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 339. [32]ప్రకటన పుస్తకం 3లో కన్పించే "కడవరి బూర" అనే పాఠంలో 11:17పై నోట్సు చూడు. [33]Clovis G. Chappell, *Sermons From Revelation* (New York: Abingdon Press, 1943), 192. [34]Ibid., 193. [35]ప్రకటన పుస్తకం 1లో కన్పించే "నాథా! ఎందాక?" అనే పాఠంలోని ప్రశ్న యొక్క చర్చలో చూడు. ప్రత్యేకించి 30 ఫుట్‌నోట్ రివ్యూ చేయి. [36]Ibid., 197. మొదటి మూడు పాయింట్లు Chappell, 197–98నుండి సేకరించబడింది. నాల్గవ పాయింటు చేర్చబడింది. [37]Garfield తరువాత 20వ అమెరికా ప్రసిడెంట్ అయ్యాడు (1881లో). [38]ఈ కథ West, 128లో కన్పిస్తుంది. [39]George F. Handel, "Hallelujah Chorus," *Songs of Faith and Praise,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1996). [40]ఈ కథ Tan, 480నుండి తీయబడింది.

[41]నీవు దీన్ని ప్రసంగంగా ఉపయోగించినట్టయితే, "తమ జీవిత రాజుగా" దేవుని చేసికొనేలా జనులను ప్రోత్సహించు.

ఆయనయందు నమ్మికయుంచి లోబడుట ద్వారా. "త్రాచులో తూచగా" అనే పాఠంలోని చివరి ఫుట్‌నోట్సును రివ్యూ చేయి మరియు "నా ప్రజలారా, మీరు దానిలోనుండి వెలుపలికి రండి" అనే పాఠంలోని తీర్పు దినాన్ని కూడ రివ్యూ చేయి.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. Handel's "హల్లెలూయా పల్లవిని," ప్రకటన 19:1–6, 16; 11:15తో పోల్చు.
2. "హల్లెలూయా" అనే మాటకు అక్షరార్థమేమి? ఆ మాటలో దేవుని పవిత్ర నామము ఉన్నందున, బహు సాధారణంగా, యోచింపకుండ మర్యాద లేకుండ వాడవచ్చునా?
3. (పాఠం ప్రకారం) ఏ రెండు విషయాలకు దేవుడు స్తుతింపబడాలి? కొన్ని కీర్తనలను చూడు, లేక పాటల పుస్తకంలోని కొన్ని పాటలను చూడు – ఈ రెండు చర్చనీయాంశాలకు ఉదాహరణలను కనుగొనడానికి.
4. రోము కూలిపోవడంలో ఆనందించుడని ఆది క్రైస్తవులు ఎందుకు ఆజ్ఞాపింపబడినట్టు?
5. కీడు శిక్షింపబడడం ఎందుకు తప్పక అవసరం?
6. 19వ అధ్యాయంలో కడసారిగా మనం యిరువది నలుగురు పెద్దలను, నాలుగు జీవులను కలిసికొంటాం. ఈ సింబల్స్‌ను రివ్యూ చేయడం ప్రయోజనకరంగా ఉండవచ్చు.
7. "దేవుడు ఏలుతున్నాడు" అని తెలిసికొనడం ఆది క్రైస్తవులకు ఎంత ప్రాముఖ్యం? ఇది తెలిసికొనడం మనకు ఎంత ప్రాముఖ్యం?
8. దేవుడు మన హృదయాల్లో ఏలాలని ఈ పాఠం అంటుంది. దేవుడు "మన హృదయాల్లో ఏలుబడి" చేయడమంటే అర్థమేమి?